# నీవు–నేను

నీలి మేఘమ్ము నీవు
నీ వృష్టి కి పులకించు పుడమిని నేను
మధుపమ్ము నీవు
ప్రియమార మధువొసగు పూబాల నేను
దినకరుడు నీవు
నిరంతరమూ నిను చూచు పొద్దుతిరుగుడు
నేను
నెలఱేడు నీవు
నీ జ్యోత్స్నకు వికసించు తెల్ల కలువను నేను
స్వాతి చినుకు నీవు
నీకై ఎదురు చూచు చాతకము నేను

వసంతము నీవు
నీ రాకకు చిగురించు మోడు నేను
కనుపాప నీవు
నీకలసట తెలియక కాచు కనురెప్ప నేను
పూదోట నీవు
నిను భద్రముగ కాపాడు వనమాలి నేను
ప్రాణవాయువు నీవు
నీవు లేక మనలేని జీవి ని నేను
ప్రకృతి నీవు
నిను ఆరాధించు పురుషుడు నేను.

\- భాను